బీఆర్ఎస్ గిరిజనుల సమావేశంలో మాట్లాడుతున్న జైసింగ్

అక్రమ అరెస్టులతో భయపడేది లేదు

బీఆర్ఎస్ గిరిజన సంఘం నాయకులు జైసింగ్, పటేల్ నాయక్

తొర్రూరు, నవంబర్ 17 : అక్రమ అరెస్టులతో భయపడేది ఏమీ లేదని, ఉద్యమాలు తమకు కొత్తకాదని బీఆర్ఎస్ గిరిజన సమన్వయ కమిటీ సంఘ నాయకులు ధరావత్ జైసింగ్, గుగులోత్ పటేల్నాయక్ అన్నారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తొర్రూరు, పెద్దవంగర గిరిజన సంఘ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా 19న తొర్రూరు డివిజన్ కేంద్రంలో భారీ ఎత్తున చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో తన అల్లుడి ప్రయోజనాల కోసం ఫార్మా పరిశ్రమను ఏర్పాటుకు అక్కడి రైతుల అంగీకారం లేకుండానే వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడం సరైంది కాదన్నారు. గిరిజన ప్రజలకు న్యాయం జరిగేంత వరకు ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ ఎస్టీసెల్ సంఘ నాయకులు జాటోత్ స్వామి, గుగులోత్ రమేశ్, కౌన్సిలర్ గుగులోత్ శంకర్, మాజీ సర్పంచులు బానోత్ శ్రీను, లకావత్ యాకూబ్, ధరావత్ బీమానాయక్, జాటోత్ విజయభాస్కర్, బాలునాయక్, భోజానాయక్, మాలోత్ శ్రీను, జాటోత్ రాము, ధరావత్ నవీన్, భూక్యా రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు

సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు జీ నాగయ్య

సమావేశంలో మాట్లాడుతున్న నాగయ్య

డోర్నకల్, నవంబర్ 17 : మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదినెలలు గడిచినా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు జీ నాగయ్య అన్నారు. ఆదివారం డోర్నకల్ పట్టణంలో అజరయ్య ఫంక్షన్ హాల్‌లో సీపీఎం పార్టీ జిల్లా 3వ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఒక్కటే అమలు చేస్తుందన్నారు. రైతులకు రైతు భరోసా, పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని అన్నారు. ఎంపీ బలరాంనాయక్ భారీ మెజార్టీతో గెలిచి ఇంత వరకు నియోజకవర్గంలో పర్యటించలేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలన పేదప్రజలకు భారంగా మారిందన్నారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, పాలడుగు భాస్కర్, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టి వెంకన్న, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుడు బొమ్మన అశోక్, పట్టణ కార్యదర్శి నవాబ్, సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి : ఆర్డీవో

కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతున్న ఆర్డీవో

పెద్దవంగర, నవంబర్ 17 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలను వేగవంతం చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని తొర్రూరు ఆర్డీవో గణేశ్ సూచించారు. ఆదివారం మండలకేంద్రంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. గన్ని సంచులు, ప్యాడీ క్లీనర్లు, మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికి వరకు జరిగిన కొనుగోళ్లపై ఆరా తీశారు. ఐకేపీలో కొందరు రైతుల ధాన్యం నల్లగా ఉండటంతో రిజెక్ట్ చేశారని నిర్వహకులు, రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మిల్లు యజమాన్యంతో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూడాలని అధికాలకు ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్, ఏవో స్వామి, ఏపీఎం రమణాచారి, ఆర్ఐ లష్కర్ పాల్గొన్నారు.

మొదటి రోజు ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష

- జిల్లాలో 21 సెంటర్లలో నిర్వహణ
- పరీక్ష సరళిని పరిశీలించిన అధికారులు

మహర్షి పరీక్ష సెంటర్‌లో తనిఖీ చేస్తున్న ఎస్పీ సుధీర్‌రాంనాథ్‌కేకన్

తొర్రూరు : వాహనంలో పరీక్ష పత్రాలను తరలిస్తున్న సిబ్బంది

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 17 : పట్టణంలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-3 పరీక్ష అన్ని సెంటర్లలో ప్రశాంతంగా ముగిసింది. పరీక్షలు రాసే అభ్యర్థులకు ముందస్తుగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సెంటర్ల వద్ద తాగునీరు, వైద్య సదుపాయం కల్పించారు. అన్ని కేంద్రాల్లో పూర్తి బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ పట్టణంలోని మహర్షి, సాంఘిక సంక్షేమ గురుకులం ప్రభుత్వ బాలుర, బాలికల, ఏకశిల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష సరళిని పరిశీలించారు. జిల్లాలో గ్రూప్-3 పరీక్షలో భాగంగా పేపర్-1కు ఉదయం మొత్తం 7,592 మంది అభ్యర్థులకుగాను 21పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేశారు. 4,373 మంది పరీక్షలకు హాజరుగాక 3,219 మంది గైర్హాజరైనట్లు ఎస్పీ తెలిపారు. పేపర్-2 (మధ్యాహ్నం) మొత్తం 7,592 అభ్యర్థులకు గాను 4,350మంది పరీక్షకు హాజరు కాగా, 3,242 మంది గైర్హాజరైనట్లు పరీక్షల రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ బలరాం నాయక్ తెలిపారు.

జిల్లా కేంద్రంలో బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు

పట్టణంలో గ్రూప్-3 పరీక్షల నేపథ్యంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఆదివారం బాంబ్‌స్క్వాడ్ తనిఖీలను నిర్వహించారు. రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ తోపాటు పలు చోట్ల పోలీసులు తనిఖీలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ ఆడ్మిన్ అనిల్, టీం సభ్యులు అంజయ్య, రాజు కృష్ణ, యాకయ్య పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అధికారులు..

తొర్రూరు : గ్రూప్-3 పరీక్ష ప్రశాంత వాతావరణంలో మొదటి రోజు పూర్తి అయ్యింది. పరీక్ష కేంద్రాలను ఆర్డీవో గణేశ్, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ పర్యవేక్షించారు. ఆదివారం తొర్రూరు సర్కిల్‌లోని 8 పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. బయోమెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకున్నారు.

ఉదయం పరీక్షకు సంబంధించి 9.30 గంటల వరకే పరీక్షా కేంద్రంలోకి వెళ్లేందుకు అనుమతించారు. మధ్యాహ్నం పరీక్షకు సంబంధించి 2.30 తరువాత ఎవరినీ లోనికి అనుమతించలేదు. చీఫ్ సూపరింటెండెంట్‌కు తప్ప మరెవ్వరికీ పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతివ్వలేదు. కొన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో అధికారులు అనుమతించకపోవడంతో వెనక్కి తిరిగి వెళ్లారు.

పర్సును బాధితురాలికి అప్పగిస్తున్న కండక్టర్, తోటి ప్రయాణికులు

నిజాయితీ చాటుకున్న బస్సు ప్రయాణికులు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 17 : ఓ మహిళ పోగొట్టుకున్న బ్యాగును తిరిగి అప్పజెప్పి తోటి ప్రయాణికులు నిజాయితీని చాటారు. ఆదివారం మధ్యాహ్నం లక్ష్మి అనే ప్రయాణికురాలు కురవికి వెళ్లాల్సి ఉంది. కానీ మానుకోట నుంచి ఇల్లందు వెళ్లే బస్సు ఎక్కింది. బస్సు స్టార్ట్ కాగానే కండక్టర్ ఈ బస్సు ఇల్లందు పోతుందని చెప్పగానే హడావుడిగా బస్సు నుంచి దిగింది. ఆమె పర్సు మాత్రం బస్సులోనే ఉండి పోయింది. పక్కనే ఉన్న బయ్యారానికి చెందిన గుండ రజిత, షాహన ఇద్దరు ప్రయాణికులు గమనించి ఈ పర్సును కండక్టర్‌కు అప్పగించారు. పర్సును ప్రయాణికుల ముందే కండక్టర్ చూడగా అందులో నాలుగు తులాల బంగారం, ఐదు వందలు, ఒక సెల్‌ఫోన్ ఉంది. బస్సు పక్క స్టేజీకి వెళ్లే సరికి పర్సు మరిచిపోయిన లక్ష్మి ఆటోలో వచ్చి ఏడుస్తూ కండక్టర్‌ను అడిగింది. ప్రయాణికులైన రజిత, షాహన సమక్షంలోనే పర్సును బాధితురాలికి కండక్టర్ నాగరాజు, డ్రైవర్ సూర్యలు లక్ష్మికి అప్పగించారు. దీంతో బస్సులో ప్రయాణం చేసే వారు వారి ఉదారతను అభినందించారు

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి : కలెక్టర్

మహబూబాబాబాద్ రూరల్, నవంబర్ 17 : సాంస్కృతిక కళాయాత్ర ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ నెల 19నుంచి డిసెంబర్ 7వరకు ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న క్రమంలో జిల్లాలో మూడు కళా బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కళాబృందాలు ప్రతి రోజు మూడు గ్రామాల్లో సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 19న సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ పర్యటనకు వస్తున్న క్రమంలో జిల్లా ప్రగతి నివేదికను అధికారులు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వ్రతంలో పాల్గొన్న భక్తులు

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

కేసముద్రం, నవంబర్ 17 : మండలంలోని ధన్నసిరి గ్రామ శివారులోని ఫారెస్టు ఉసిరి వనంలో ఆదివారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. కార్తిక మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సాయి దుర్గా కుటీరానికి చెందిన 118మంది దంపతులు సామూహిక వ్రతాలు, 30మంది దంపతులు తులసి కల్యాణం నిర్వహించారు. పూజల్లో కొత్తపల్లి శేఖర్, ఓమ సంతోష్, శ్రీరాం చంద్రన్‌కుమార్, బోగోజు వేణుగోపాలచారి, మాలె రవి, శ్రీరాం కిరణ్‌కుమార్, లెంక్కలపల్లి సంతోష్ పాల్గొన్నారు.

వెండి విగ్రహాలు బహూకరణ

స్వామి వారి మెడలో లక్ష్మీదేవి, అలివేలి మంగ వెండి విగ్రహాలు

నర్సింహులపేట, నవంబర్ 17 : మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయాలనికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌రావు సతీమణి విజయలక్ష్మి లక్ష్మీదేవి, అలివేలిమంగ వెండి విగ్రహాలను అందించారు. ఏడాది క్రితం మాజీ ఎమ్మెల్యే దంపతులు దేవాలయానికి వచ్చిన సమయంలో స్వామివారి మెట్లకు ఇనుప రెయిలింగ్‌కు రూ.30వేలు, దేవతల విగ్రహాలకు రూ.10 వేలు అందించారు. ఆదివారం దేవత వెండి విగ్రహాలను అర్చకులు నందనాచార్యులు అలంకరించారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

డోర్నకల్, నవంబర్ 17 : డోర్నకల్ మండలంలోని 30గ్రామ పంచాయతీల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొనసాగుతున్నది. ఆదివారం సర్వేను ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో మీర్జా మున్వర్‌బేగ్ పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సర్వేకు వచ్చే సిబ్బందికి సహకరించాలని వారు ప్రజలను కోరారు.

బాధిత కుటుంబాలకు రెడ్యా పరామర్శ

ఎలుక చెట్టు తండాలో పరామర్శిస్తున్న రెడ్యానాయక్

కురవి, నవంబర్ 17 : ఎలుక చెట్టు తండాలో మాజీ సర్పంచ్ తేజావత్ అమీరిబాయి తల్లి భూక్యా ద్వాలీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసకున్న మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరీ పిచ్చిరెడ్డి, సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు గుగులోత్ రవినాయక్ పాల్గొన్నారు.

మరిపెడలో..

మరిపెడ : మరిపెడ మున్సిపల్ కేంద్రానికి చెందిన ఫైజ్ ఇటీవల అనారోగ్యనికి గురై చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆదివారం బాధితుడిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఉప్పల కృష్ణమూర్తి నూతన గృహ ప్రవేశానికి హాజరై సత్యనారాయణ వ్రతంలో పాల్గొని పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సిందూరకు మారి, నాయకులు అచ్యుతరావు, ఆయూబ్ పాషా, లతీప్, వైద్యాధికారి రవికుమారి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల దినోత్సవాన్ని నిర్వహించాలి

తొర్రూరు : వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు

తొర్రూరు, నవంబర్ 17 : ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు చిల్లా సహదేవ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని గెస్ట్‌హౌజ్‌లో వాల్‌పోస్టర్‌ను సంఘ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం సహదేవ్ మాట్లాడారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లాలోని ముదిరాజ్ మత్స్యకారులు నవంబర్ 21న ఒక పండుగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ బిడ్డ ముదిరాజ్ జెండా ఎగరవేసి ఐక్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘనాయకులు చంద్రమూర్తి, నారాయణ, సోమయ్య, వెంకన్న, యాకయ్య, మహేశ్, రామచంద్రు, పూర్ణ, గోపాల్ ప్రసాద్, సాంబయ్య, ప్రవీణ్, రమేశ్, ప్రభాకర్, రవి, నాగన్న, దయాకర్ పాల్గొన్నారు.

మత్స్యకారుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నర్సింహులపేట : ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 21జరిగే తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మంద వెంకన్న కోరారు. ఆదివారం ఆయన మత్స్యకారులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రామనర్సయ్య, లింగయ్య, రాములు, రవి, రమేశ్, నాగేశ్వరావు, సత్య, చంద్రయ్య, నర్సయ్య, ఉమేశ్, నరేశ్, రామచంద్రయ్య, కృష్ణ పాల్గొన్నారు.

'మంగక్క త్యాగం వెలకట్టలేనిది'

మంగక్క మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నర్సయ్య

గంగారం, నవంబర్ 17 : ఏజన్సీ ప్రాంతంలో వెనుకబడిన ఆదివాసీలు, ఇతర పేద ప్రజల చైతన్యం కోసం తన జీవితాన్ని ధారపోసిన ఈసాల మంగక్క మన మధ్యలేకపోవడం బాధాకరమని, ఆమె ఆశయ సాధనకు ఉద్యమించాలని ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొడిశలమిట్ట గ్రామంలో సీపీఐఎంఎల్ ప్రజాపంథా గ్రామ నాయకురాలు ఈసాల మంగక్క కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పార్టీ నాయకులతో కలిసి ఆమె పార్థివదేవంపై పూలమాలవేసి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంగక్క త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. కార్యక్రమంలో ఇల్లందు మాజీ జడ్పీటీసీ చంద్ర అరుణ్, కొత్తగూడ మాస్‌లైన్ కార్యదర్శి ప్రభాకర్, డివిజన్ నాయకులు ఈక భిక్షం, కుర్సం రంగయ్య, నాగేశ్వరరావు, బుచ్చిరాములు పాల్గొన్నారు.

సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శిగా శ్రీనివాస్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 17 : సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శిగా పట్టణ కేంద్రానికి చెందిన సాదుల శ్రీనివాస్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం డోర్నకల్‌లో నిర్వహించిన సీపీఎం పార్టీ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం నియమించినట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా సీపీఎం పార్టీ నాయకులకు సాదుల శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

మహిళ ఆశీర్వాద సభకు తరలి రావాలి

దంతాలపల్లి, నవంబర్ 17 : వరంగల్‌లో ఈనెల 19న నిర్వహించనున్న మహిళ ఆశీర్వాద సభకు మండలంలోని మహిళలు తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోత్ భట్టునాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సతీశ్, లింగారెడ్డి, రాములు, బాలాజీ, యాకన్న, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, వీరన్న, మహేందర్‌రెడ్డి, హరికృష్ణ పాల్గొన్నారు.

రూ.500ల బోనస్ అందిస్తాం

- ఎమ్మెల్యే మురళీనాయక్
- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఇనుగుర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కేసముద్రం/ఇనుగుర్తి, నవంబర్ 17 : ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సన్నరకం ధాన్యానికి రూ.500ల బోనస్ అందిస్తామని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. కేసముద్రం మండలంలోని కల్వల, మహిమూద్‌పట్నం, కోరుకొండపల్లి గ్రామాల్లో, ఇనుగుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడారు. రైతులు తొందరపడి తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. 24గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు. రూ.2లక్షల రుణం కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ అమలు చేస్తామని తెలిపారు. కేసముద్రంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సింగిల్‌విండో వైస్‌చైర్లన్లు అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బండారు దయాకర్, వేముల శ్రీనివాస్‌రెడ్డి, గండి శ్రీనివాస్, గంట బాలకృష్ణారెడ్డి, గంట రామ్మోహన్‌రెడ్డి, బొడ్డు భిక్షం, డీటీ ఎర్రయ్య, ఎంపీడీవో ఉదయశ్రీ, ఏవో వెంకన్న, సీఈవో వెంకటాచలం, ఇనుగుర్తిలో పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, ఏవో భూక్య మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు కురెల్లి సతీష్, డైరెక్టర్ కొట్టం రాము, చిన్నాల కట్టయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల ఉన్నతికి పాటుపడాలి..

మహబూబాబాద్ రూరల్ : జిల్లాలోని నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి ఉన్నతికి పాటుపడాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. పట్టణం కేంద్రంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెచ్ఎంల కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం జిల్లాలో నూతనంగా ఎంఈవోలుగా బాధ్యతలు స్వీకరించిన వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇస్లావత్ లచ్చిరాంనాయక్, మందుల శ్రీరాములు, వెంకటేశ్వర్లు, శంకర్‌నాయక్, బాలాజీ, అనిదాదేవి, పూల్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

- ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ
- ఉమ్మడి వరంగల్ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభం

నెల్లికుదురు, నవంబర్ 17 : క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆర్గనైజింగ్ సెక్రటరీ జీ సత్యనారాయణ, రాష్ట్ర పరిశీలకులు కృష్ణమూర్తి అన్నారు. ఎస్‌జీఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా బాస్కెట్ బాల్ పోటీలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లా నుంచి 300మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని వారు తెలిపారు. అండర్-14, అండర్-17 విభాగంలో గెలుపొందిన 20మంది బాలురు, 24మంది బాలికలు కేసముద్రం మండల కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడా నిర్వాహకులు సీహెచ్ ఐలయ్య, ఫిజికల్ డైరెక్టర్లు కొప్పుల శంకర్, సునిత, సురేశ్, వెంకన్న, ప్రణయ్, ప్రభు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కేసముద్రం, నవంబర్ 17 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన గణేశ్ అనే విద్యార్థి జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రాజు తెలిపారు. ఇటీవల రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొన్న గణేశ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. గణేశ్‌ను పీఈటీ రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 17 : నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై సీపీఐ పార్టీ పోరాటం చేస్తున్నదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి విజయ్‌సారథి అన్నారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని కాలనీల్లో తాగునీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, వెంకన్న, సాంబలక్ష్మి, యాకమ్మ, మహేశ్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో తిరుపతిరెడ్డి

వరి కొయ్యలను కాల్చొద్దు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 17 : వరి కోతల అనంతరం వరి కొయ్యలను కాల్చటం వల్ల పర్యావరణానికి హాని జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తూర్పుతండాలో సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వరి కొయ్యలను కాల్చటం వల్ల భూమిలో పోషకాలు, సూక్ష్మ జీవులు, సారం మొత్తం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో రైతులు ధరావత్ బాలు, శంకర్, రవికుమార్, భీమా పాల్గొన్నారు.

కార్యదర్శిపై దాడిచేసిన వ్యక్తిపై కేసు

డోర్నకల్, నవంబర్ 17 : పంచాయతీ కార్యదర్శిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ భూక్యా రాజేశ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు ప్రకారం.. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేస్తున్న సీరోలు మండలం చిలక్కోయలపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి యాకూబ్‌పాషాపై అదే గ్రామానికి అంగన్‌వాడీ టీచర్ భర్త అనంతరెడ్డి అకారణంగా దాడి చేసినట్లు తెలిపారు. యాకూబ్‌పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇంటి స్థలం కబ్జాకు ప్రయత్నం

రక్షణ కల్పించాలని బాధితుల ఫిర్యాదు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 17 : తమ ఇంటి స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నం చేయడంతోపాటు తమపై దాడి చేశారని, తమకు రక్షణ కల్పించాలని షేక్ అమీదా పేర్కొన్నారు. పట్టణానికి చెందిన అమీదా తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో పత్తిపాక రోడ్‌లో సర్వే నంబర్ 507లో 175గజాల స్థలాన్ని షేక్ ఫిరోజ్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇటీవల మున్సిపల్ పర్మిషన్ తీసుకుని ఇంటి నిర్మాణం చేస్తున్నట్లు